గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆషాఢ బ॥ ౧౪ బుధవారము. (౨౭ జులై ౧౯౨౭) { సంచిక ౫౮

సంఘ సంస్కరణ మహాసభ

నందగిరి వేంకటరావుగారు

ఇంచుమించు సంఘ సంస్కరణ మహాసభ ముగిసినప్పటినుండి రాష్ట్రీయ పత్రికలందు ముఖ్యముగా తెనుగు నీలగిరి పత్రికలయందు విమర్శనములు ప్రకటింపబడుచునే యున్నవి. ఇట్టి విమర్శనములు వ్రాయు విమర్శకుల అభిప్రాయమేమో స్పష్టముగా గోచరించుటలేదు. కొన్ని వ్యాసములందు విషయమునకు సంబంధించని వ్యక్తి దూషణములు ప్రకటింపబడినవి. మహాసభయందు నిష్పక్షపాతబుద్ధితో పాల్గొనిన మహాశయులందరు తప్పక నిట్టి అభిప్రాయము నొందబోవు. సభను రాజాలని పత్రికాపాఠకులు లే విషయమై పొరపాటు పడుదురు. ఈ వ్యాసములను బట్టి మహాసభయందు ఆంధ్రులకు ఏదో గొప్ప అవమానము జరిగినదనియో లేదా ఆంధ్రులస్థితి గర్హితముగా నుండెననియో గ్రహించుట సహజము. పాఠకులు దలచునట్లేమియు జరుగలేదు.

ఈ మహాసభయందు ఆంధ్రులకు లభించిన ఉన్నతస్థానము గత ఏ మహా సభలయందు లభించలేదు. తమకన్న శతాబ్ద వెనుకబడిన ఆంధ్రులను ముందునకు గొనిపోవ ప్రయత్నించుచున్న మహారాష్ట్ర సోదరులు నిందార్హులని చెప్పుటకెట్టి [illegible] జాలరు. దేశాభిమానులగు ఆంధ్రులు కొందరీ సందర్భమున తమ ఆంధ్రులకై కడు శ్రద్ధతో పనిజేసినందులకు తక్కిన ఆంధ్రులు కృతజ్ఞులు గావలయును. మహాసభ కార్యనిర్వాహకులచే ప్రత్యేక తెనుగు ఆహ్వానములు ముద్రింపింప బడినవి. మూడు [illegible] ఏడుమండల ఆహ్వానములు ఆంధ్రులకై పంపబడినవి. [illegible] జాలు స్టేషనులపై ఆంధ్ర స్వచ్ఛంద సేవాభటులు నిరీక్షించిరి. ఆంధ్రులకు ప్రత్యేక భోజనాది సౌకర్యము లేర్పరుపబడకుండెడివే, కొన్ని [illegible] ముందుగా తెల్పుటకు కోరబడినను తెలుపనందున ఆ యేర్పాటు గావించుటకు వీలు లేకుండెను. (Subjects commetee) సబ్జెక్ట్సు కమేటీ యందు ఆంధ్రులకు తావొసంగ బడలేదని ఒకరు అభిప్రాయము నిచ్చుచున్నారు. జిల్లాకొకరి చొప్పున ఆంధ్రులకు ప్రత్యేక తావొసంగ బడినది. కాని వచ్చు వారెవరును లేకుండిరి. అచ్చట తీర్మానములన్నియు ఉర్దూ భాషయందే చర్చింప బడినవి. ఆ సభ్యులాంధ్రులచ్చట యుండినను ఉర్దూ తెలిసినవారై యుండిరి. మహాసభయందు కూడ ఆంధ్రుల సంఖ్య అతి అల్పముగా నుండెను. ప్రేక్షకుల సంఖ్యలో [illegible] పాల్గొనను లేకుండిరి. అందు ఏ ఒకరిద్దరు తప్ప తక్కిన వారికి హిందీ గ్రాహ్యము గాకపోయినను [illegible] తెనుగునందు ఉపన్యాసములు గావింప [illegible] అమిత సంఖ్యాకులగు ఆంధ్రేతర సోదరులను [illegible] వాని ఎరుగు నాట్యమాడి నటులుగా [illegible] శ్రీమతి చాట్రాతి లక్ష్మీ నరసమాంబగారు [illegible] నించినప్పుడు మహారాష్ట్ర సోదరులు [illegible] కరతాళధ్వనుల రూపమున వారి బుద్ధిరని నుడివిరి. అట్టి సాదృశ్యమును బట్టియే ఆంధ్రోపన్యాసాపేక్ష తేటబడుచున్నది. ఒకవేళ ఆంధ్రుల సంఖ్య హెచ్చుగానుండిన అటులెన్నటికిని జరిగెడిది గాదు. ఇక, ఆంధ్ర నాయకులకు అవకాశము దొరకినప్పుడు తెనుగు వరకు మాట్లాడ లేదనిరి., తీర్మానముల చెప్పుట యందో లేక వానిని బలపరచుటయందో మాత్రము వారికి అవకాశము లభించినది. అది ప్రధాన [illegible] తెలియుటకై [illegible] సమయము. తీర్మానములు [illegible] సమయము ఆంధ్రదేశమునకు నిజ మహారాష్ట్ర సోదరులకు తెలుప వలసిన సమయము. అట్టిచోట ఏ ఒకరిద్దరి ఉపన్యాసము తెనుగునందు మాట్లాడిన ఎంత సమంజసముగా నుండెడిదో పాఠక మహాశయులే గమనించ వలయును.

పై విషయము అన్నిటికి ఒక ముఖ్య కారణము గోచరించుచున్నది. అది అవకాశము సమయము లభించినప్పుడు, మనదేశ భాషాభివృద్ధికి గౌరవము లభించునప్పుడు ఆంధ్రమహా పురుషులు ఉపేక్షించుటయే. [illegible] పంపబడిన ఆహ్వానముల [illegible] మహాసభకు రాకుండుటయే [illegible] చున్నది. కేవల ప్రేక్షకులచే గూడిన మహాసభ [illegible] ఆంధ్రుల సంఖ్య హెచ్చుగా నుండినయెడల ప్రదేశమునకు, ఆంధ్ర భాషకు [illegible] గలుగు చుండెడిది. ఏ. సత్యనారాయణ మహాశయులకు సమయము చిక్కనియ్య లేదట. [illegible] [illegible] మహాశయులకు రక్షించి [illegible] వారలు.

ఆంధ్ర సోదరులారా! ఇకనైనను మనస్థితిని గుర్తెరిగి కార్యములను ప్రయత్నించ వలయును. వ్యక్తి దూషణముల ననేకొక్కటి వదలవలయును. ఐకమత్యమును శిరమున దాలిచి [illegible] వలయును. ఆంధ్రదేశమును బాగుపరచుట యందును, ఆంధ్ర భాషను వృద్ధిపొందించుటయందును, ప్రతి ఆంధ్రుడును [illegible] ఆలోచించి నడుచుకొనిన తప్పుగాదు.

పరిశోధనావసరములు

(పి. సూర్యనారాయణ శాస్త్రిగారు)

(౨)

ఇంతవఱకు నేనొక్క వ్యాసమున పరిశోధనా కార్యాంతర్గతమగు శాసన ప్రతిబింబ గ్రహణము, తాళపత్రగ్రంథ సంపాదనమునకెట్టుల స్థానికులకు సర్కా[illegible]నావలసి యున్నారో తెలిసికొనియుంటిమి. పరిశోధక సంఘము జేయవలసినపని యింతటితో ముగియలేదు. పూర్వశిల్ప సంరక్షణము ప్రధాన విధులలోను జేరినదియే. మన దేశమంతటను శిల్పనైపుణ్య ప్రకటన గావించు దేవాలయములు మందిరము లెన్నియో శిథిలావస్థ యందున్నవి. రెండువేల సంవత్సరముల క్రిందట జారిత్రక ప్రసిద్ధి నమభవించిన బౌద్ధ మందిరములు (స్తూపములు) లెన్నియో కూలిపోవుచున్నవి. కొన్ని భూగర్భమున నుండి యచటనే శిథిలమయినవి, నానాక్రిమియను మనుష్య పశువులచే బాధింపబడుచున్నవి. ఒక్కొక్క దేవాలయమునందు వ్యవస్థ చేయబడిన శిల్పప్రశస్తి గాంచియాడ నవి బ్రహ్మాండమే గావలయు. ఏమాత్రము పరిశీలింప నవకాశము గలిగిన వారయిన పూర్వగ్రంథ రచయితలు గావించిన యద్భుత కల్పనా వర్ణనాదికములే మాత్రము నతిశయోక్తి భరితములు గానియు, వారే వర్ణనయు శిల్పస్వభావ కౌశలము చిరకీర్తి వర్ణించి రనియు దెలియ గలుగుదురు. ఇంతేగాక నానాదేశములందలి ప్రజ్ఞాళి వీని గ్రహించి తత్కళా రహస్యము నెఱుంగజాలక యత్యంతమున మునింగి పోవుచున్నారు. ఇట్టి శిల్పము లెన్నియో వనసీమ గజాలని యడవులలో పరహస్తగతములయినవి. ఎన్నియో యమూల్య శిల్పములు వానిజూచి యానందింప జాలని మహమ్మదీయ మతావేశుల క్రూర కరాఘాతముల పాలయినవి. ఇక నైన పరిష్కృత శేషములు, భగ్న శేషములు నయిన వానిని జాగరూకతతో గాపాడ వలయును. భూగర్భమునయున్న మందిరముల, నాణెముల, పూర్వ చారిత్రక చిహ్నముల శోధించి వాని బూజించుచుండ వలయును.

పైపని గావించుట కెంతయో ధనము గావలసి యుండునని వేఱు చెప్ప నక్కఱలేదు. కాని సర్కారు పుష్కలముగా లభించి పెక్కురు బూనుకొని మనస్ఫూర్తిగా పనిచేయుచున్న యుద్యమ మెద్దియు ధన సహాయము లేక చెడిపోయినది లేదు. పైస్థితి గలుగుట లోపలనే ప్రజలయందు ప్రబోధము కలిగి ధనముదాన లభించుచుండును. ఇదియునుగాక ఏవిధమగు కృషి గావించుటకే గవర్నమెంటు వారిచే [illegible] శాఖ [Archeological Dpt.] స్థాపింప బడియున్నది. దేశబాహ్యాభివృద్ధికే గాక కేవలము తమ వేతనము భత్యా నభివృద్ధి గావించుకొనుటకై పనిచేయుచున్న యందలి యుద్యోగుల ప్రోగ్రాము తాజేటినదని మిం మట లేదు. సంవత్సరమున నెక్కొలది శాసనములో నే కొలది నాణెములో సంపాదించి వానిని గుఱించి సార్ఖ్యటముగ నిర్ణయభారమ సాధ్యమయిన రిపోర్టులు ప్రకటింతురు. సర్కారు వారికి సర్వవిధములగు సౌకర్యములగూర్చి యెంతయో పని జరుగుచున్నదని యనుకొనుచున్నారు. కాని యింతవఱకు జరిగిన కొలదిపని గుఱించి యయిన ప్రజలయందు తెలివిడి, వారిజన సామాన్యమునకు దెలియని యేయుర్దూ భాషలలోనో యుండుట వలన యాశాఖ చేయు పని దెలియ జాలకున్నారు. కావున పరిశోధనా మూలమా రిపోర్టులు లఘుపుస్తకములు భాషాంతరించి వ్యాపింపజేసి యందలి విషయముల సర్వులకు నెఱుంగ నవకాశము గల్పింప వలయును. గవర్నమెంటువారి దృష్టి నాకర్షింపని పూర్వ శిల్పచారిత్రకముల సంరక్షణ విషయమున శ్రద్ధగైకొని సంవిధింప వలయును. ఇటుల జేయుట వలన సర్కారు కృషియందును ప్రజలకృషియందు నన్యోన్య సహాకార సంబంధ మేర్పడును. అవరకే సర్కారు పనులను గావించు నత్యుత కృషి గాంచిన గవర్నమెంటు వారి సహాయము గావింతురు.

ఇదియునుగాక ప్రస్తుతము శాసన పరిశోధనార్థమయి బయలుదేరిన వారెన్నియో యపూర్వశిల్ప దృశ్యముల గాంతురు. వానిని కేవలము వర్ణించుటకంటె వాని ఛాయాకర్షణము నొకదాని గావించి ప్రకటించుటకు వసతిగలుగు నాటికయిన సంచితము జేసియుంప దగును. అందున నొక క్యామెరా యీమీద చాలయవసరమగుటచే సాధ్యమగు నంతత్వరలో నదనా వచ్చు పర్యటనకు లోపలనే నద్దాని సంపాదించి యుంప బరిశోధక సంఘము వారిని బ్రార్థించుచున్నాను. దీనితో బాటు నైజాంరాష్ట్ర శాఖా సంబంధమగు విశేషములే గాక బ్రిటిషు దేశములోని యాశాఖా వివరముల ముఖ్యము లయినవి తెలుపు యేర్పాటులు గావింతురు గాక.

"బిజిలి" సంపాదనము

ఒకకథ

(శ్రీ. వీరభద్రరావుగారు)

౧

సుగుణభూషణ రావునుగూర్చి మీకు తెలిసి యుండినయెడల, అట్టి పరిస్థితులందు వేరు విధముగా, ప్రవర్తించి యుండడని మీరు గ్రహింపగలరు. ప్రతాపరావతని ముఖ్య స్నేహితుడాయెను. ప్రతాపరావునకు డబ్బుయొక్క యావశ్యకతకజియే ప్రధమము కాదాయెను.

ప్రతాపరావు ద్రవ్యార్జించుట యందును, వ్యయము చేయుటయందును సహజ శక్తిమంతుడు. బ్యాంకులలో ధనమును గూడబెట్టుట లాభకరమని మీరు నిరూపించినయెడల అతడు వెంటనే మరికొన్ని లాభకరమగు నుద్యమములను జేర్కొనును. ఎంతమాత్రము శ్రమ కవసరము లేక పోయినను, నగలు, గడియారములు, బైసికిళ్లు, పాతబండ్లు అతడు క్రయము చేయును. తనకు డబ్బు ఇబ్బంది కలుగగానె వానిని విక్రయించును లేదా కుదువబెట్టును. విక్రయించినప్పుడు నష్టము రాకపోయినను, కుదువ బెట్టినప్పుడు తిరిగి విడకొట్టు సామాయాతనికి లేకుండెను.

ఇప్పుడు దమ్ముకొలను అసాధారణముగా నాతడు చిక్కుల పాలయ్యెను. అరు నెలల నష్ట వ్యాపారముచే, నతని యాస్తియంతయు విక్రయింప వలసి వచ్చెను. అయినను సిమెంటు కరోపెటిలో కొన్ని భాగములును, రెండు పనికిరాని బండ్లును—కుదువ బెట్టుటకు మాత్రమే మిగిలెను.

ఇక నాతనియొద్ద విలువగల పదార్థము "బిజిలి" మాత్రమే. అతనికిప్పుడు అవసరముగా గావలసిన ఇరువది రూపాయలను, బిజిలిని విక్రయించకయే సుగుణభూషణ రావును అడిగి యుండినచో సుగుణభూషణుడును ఆద్రవ్యము బదులిచ్చియుండును. అట్టి పరిస్థితులందు సుగుణ భూషణుడు వేరు విధముగా ప్రవర్తించి యుండడు. కాని ప్రతాపరావు ఎట్టిసొమ్మును బెట్టకయే యెన్నడును జనులు పుచ్చుకొనడు. ఇట్టి తనచర్యను సమర్థించుకొని గర్వించు చుండును. కావున బిజిలిని అమ్ముటకే నిశ్చయించుకొనెను.

ప్రతాపరావు బిజిలిని తీసికొని సుగుణ భూషణరావు కార్యాలయమునకు వచ్చెను. బిజిలిని జూచిన తోడనే ఆఫీసులోని గుమాస్తాలు భయపడి కేక లిడసాగిరి. ద్వారమువద్ది బాలుడు జడిసి బల్లచాటునకు బోయి, ప్రతాపరావు, బిజిలియు, సుగుణ భూషణరావు గదిలోనికి వెళ్లుచుండగా వికారముగా జూడసాగెను.

సుగుణ భూషణరావు సామాన్యపు పొడుగుగా నుండు యౌవనుడు. ఎల్లకాలము బల్లదగ్గర నుండు వారివలె గాక విశాల వక్షుడయి యుండెను. అతని ముఖమునందు సౌమ్య భావమును, దృఢనిశ్చయ బుద్ధియును గాంపవచ్చు చుండును. అతని జూడగానె నిక్కమైన మిత్రుడుగా నుండ గలడని గ్రహింప వచ్చును.

బిజిలికి మంచి జ్ఞాపక శక్తి కలదు. కావున బిజిలి సుగుణ భూషణుని వెంటనే గుర్తింప గలిగెను. వెంటనే యాతని వద్దకు దుమికి యాతని ముద్దు గొనుటకు పైకెగుర సాగెను. పరిచయులు గనుపించిన యెడల బిజిలికి పరమ సంతోషము. క్రొత్త వారైనచో దాని కఠినమైనగుణ్ణు వారికి జాగ్రత్తను బోధించును. ప్రతాపరావున కింటివద్ద ఏనక్క పిల్లను భయములేదు. బిజిలికి కొంచెము పంజ చేసినచో జాలును. ఎట్టి విపరీతపు దైనకుపరె శోకముదుం వలసినదే

ఇంటియందు బిజిలి వెల్లి యాదేశపు మంచి జాతి కుక్క. ప్రతాపరావు ఎట్టి పాతబండిలో బోవుచున్నను, అతని ప్రక్కను ఇది కూర్చుండి యుండినచో రాజుగారి బండికి గలయందము వచ్చును. ప్రతాపరావు ప్రక్కన బండిలో బిజిలి యున్నచో, మోటారులలో బోవువారును, వీధిలోని పోలీసు జవాను సాదర పురస్సరముగా ప్రతాపరావును మాటాడించెదరు.

బిజిలిని మెచ్చుకొనని వారెవరున్నట్లు గనుపించదు. కొందరు దానిని జూచి భీతిల్లెదరుకాని యట్టి భీతి కవకాశము లేదు. దానియందు క్రౌర్యమే గనుపించదు. దాని నెవరును బాధించని యెడల నది యెవ్వరిని బాధించదు. అది యెప్పుడును, ఆటలకొరకు పరుగెత్తును, మూలను, హీన స్వరముతో గురగరలాడుచు కరవ వచ్చినట్లు నటించును. క్రిందగ జూచినట్లుగా మనచేతిని నోటితో పట్టును. కాని పండ్లయొత్తిడియే మన చేతులకు దగిలినట్లు గనుపించదు.

సన్నగానుండి, జబ్బపుష్టిగలిగి, చురుకుదనము జూపుచు, తెలుపు రంగు గల పట్టువచ్చువంటి వెండ్రుకలతో నది నడచునప్పుడు అత్మవిశ్వాసముగల స్వాతంత్ర్యశీలిని, ప్రకటించుచుండును. మంచి శిక్షణను బడసిన దగుటచే, తన యజమానుని యాజ్ఞలను వివేకముతో గ్రహించి, విధేయత జూపును.

ప్రతాప రావునకిది యెక్కడ, ఎట్లు లభించిన దో గ్రంథ నిదర్శనములు లేవు. తనకుగల యావదాస్తి కంటెను దీనినే యెక్కుడు ప్రేమతో జూచి యాతడు గర్వించుచుండును.

సుగుణ భూషణుడు దాని తలపై మెల్లగా దట్టి దానికనుపైన వెంట్రుకలను నిమిరెను. అది తన జల్లితోక నాడించుచు, తనతల నాతని యొడిలో బెట్టెను. ఇక దానిని విడదీయుటకు వీలులేదు. ప్రతాపరావు ఇట్లు మాటాడసాగెను,

"సుగుణ భూషణా! నాకీ సాయంత్రములోగానె యిరువది రూపాయలు కావలసి యున్నవి. నన్ను ధనవంతుని జేయు వ్యాపార మిప్పుడొకటి వచ్చియున్నది"—అతడెప్పుడు మాటాడినను, ధనవంతుని జేయు విషయమును గూర్చియే—

"ఆకార్యమును ముగించుటకు గాను గ్రామమునకు వెళ్లవలెను ఈద్రవ్యమును సంపాదించుటకు ప్రయత్నించినాను. కానినాకుగల యాస్తి నంతను విక్రయించుటయో, తనఖా పెట్టుటయో తటస్థించినందున నీ కార్య సాఫల్యమునకు వీలు లేకపోయినది. నాకిప్పుడు గలయాస్తి బిజిలి యొక్కటే. ఈ యిరువది రూపాయలక్రింద బిజిలి నుంచుకొమ్ము."

బిజిలి విలువ అంతకంటె నెక్కువయని సుగుణ భూషణునకు దెలియును. అయినను వెంటనే ప్రత్యుత్తర మియ్యలేదు. బిజిలిని దీసికొనుటకెంత యభిలాష యుండినను, దానినిగూర్చి యాలోచించు కొనవలసి వచ్చెను.

సుగుణ భూషణరావునకు సుభద్రకూడ నభిలాషని యుండెను. కొన్ని మాసములనుండి తన స్వల్ప వేతనములోనుండి పైస పైస చొప్పునగూడ బెటుచుండెను. సుభద్రయును, నతడును, నగరము వెలుపల యొక కుటీరమును మానసికముగా క్రయము చేసికొని యుండిరి. తమకెట్టి కుటీరము కావలయునో వారు నిశ్చయించుకొనిరి. ఒకపడక గదియు, వంటసాలయు, స్నానశాలయు ఉండవలెను.

ఇంటి ముందర వెనుక పూలమొక్కలు వేసికొనుటకు కొంతస్థలము ముండవలెను. అంతేగాక అది యంత నిశ్శబ్ద ప్రదేశముగా నుండవలెను. ఇట్టి సౌకర్యములు గలయిల్లు నొకదానిని జూచిరి. దానికి నూరు రూపాయలు ప్రారంభమునకు తరువాత, నెలకు పది రూపాయల చొప్పునను ఇచ్చినచో దానిని గొన వచ్చుననియు దెలిసికొనిరి.

సుగుణ భూషణరావా నూరు రూపాయలు సమకూర్చుటను గూడబెట్టుచుండెను. అతని నిలువసొమ్ము దానిలో సగమును మించిపోయెను. అంతియెగాక ఇంక నెక్కువ సమకూర్చననే గాని వివాహవ్యయములకు పూజను కొంత గృహోపకరణములను గావలసి యుండెను.

ఇట్టి స్థితిలో పెండ్లియాడుట సుగుణ భూషణునకు శోభ్యముగాదని జనులనేకులు నుడువవచ్చును. దానికి ప్రత్యుత్తరము మిగుల సులభము. జనులు వివాహేచ్ఛను గలిగి యుండుటయేగాక అంతకంటె నెక్కువ యభిలషింతురు. సుగుణ సుభద్రలవంటి నూతన యువకులకు ద్రవ్యలోపమువంటి యల్ప విషయములు అడ్డుపెట్టజాలవు.

అయినను స్వంత గృహమును సంపాదించునంతవరకు పెండ్లి కార్యమును నాపిరి. నూరు రూపాయలు ఒక్క దినములో గూర్పగలుగుట సామాన్యము కలదిగాదనుట అందరకు దెలిసినదియే.

బిజిలి మూర్ధము తన చేతులలో మెలగుచుండగా, సుగుణ భూషణుడు బ్యాంకులోని తన సొమ్మును మానసికముగా లెక్కచేసి ఇరువది రూపాయిలు తీసి వేసెను. తిరిగి ప్రతాపరావు తన సంభాషణ ప్రారంభించెను.

"సుగుణా! ఈక్రొత్త పనినిగూర్చి నేను వినుగు విరామములేకుండ కృషిచేయ వలయును. పట్టణములో నున్నప్పుడు చూచినరీతిగా బిజిలిని నేను కాపాడజాలను. బిజిలిని నమ్ముటకు సందేహించ కుండుట కదియొక కారణము. అయినను, దానిని నేనువప్ప మరియొకరి కమ్మను. నీవు తీసికొన గలవా? నాకు ఆరు గంటలలోగానె పైకము కావలయును. అహా! అప్పుడే మూడంయినది. సుగుణా! ఏమనెదవు? బిజిలి అద్భుతమైన జాగిలముసుమా!"

సుగుణ భూషణుని మనోభావములు తెలిసికొన్నవాడు, అతడు దానిని కొనవలసినదే ఇంక వేరు విధముగా జేయ జాలడు. తత్ఫలితముగా బ్యాంకులోని యాతని నిలువ సొమ్ములోనుండి యిరువది రూపాయలు తగ్గిపోయెను.

ప్రతాపరావు వెడలిన తరువాత, ఇంత త్వరగా, అనాలోచితముగా, జేసిన క్రయమును గూర్చి విచారపడజొచ్చెను. సుభద్రకేమి చెప్ప వలయునో యాతనికి దోచకుండెను. తాను కొనదలచిన యింటి విలువ క్రింద మొదటి దఫా ఇయ్యవలసిన సొమ్మును సమకూర్చుటకు ఇంకను రెండు నెలలు పట్టును. ఇంకను రెండు మాసముల కాలము వివాహ కార్య మాపుట,

సుభద్రకు ఇప్పటికే చాల కాలమాగిన సుభద్రకు, కష్టముగ నుండునే! నెలకు పది రూపాయల కంటె నెక్కువ మిగల్చ జాలదు. ఇప్పుడో ఒకచక్కనైన ఇం(టి)ను నెలలలో మిగుల్చుకొను సొమ్ముతో స్వాధీనము చేయ నెంచినది.

బిజిలివంటి చుక్కను సంపాదించుటకు ఎంత కాలము నుండియో అతనికి కుతూహలము గాయుండెను. స్వంత గృహమును గూర్చి తలంచి నప్పుడెల్ల సంసారములో నుండవలసిన చుక్కను గూర్చి కూడ తలంచు చుండెను. చుక్కను వెంట దీసుకొని పొలములలో సంచరించుటయే, టెనిస్సు బ్యాడు మింటను, క్రికెట్టు మొదలగు క్రీడల కంటె సుఖకరముగా నాతడు భావించును.

బాల్యము నుండియు నాతనికి చుక్క లేకుండెను. ఇప్పుడు బిజిలి యున్నది. అది యిప్పుడే యాతడు తన యజమానుడని తెలిసికొని వచ్చుట గమనించు మన్నది. ప్రతాప్రసన్న దినమునకు కాలువెంట సలాము చేసి పిడికిళ్లు (?) బిడువను గైకొనెను. ఇప్పుడు సుగుణ భూషణరావు గల్లక్రింద నిర్చింపగా చూచెను.

సుభద్రను, తాను చేసిన బేరమును, తలచినచో తేలిక బడుచు, ఎట్లో పనిచేయ సాగెను. భ్రమరముల వన్నెవంటి కన్నులతో చుక్కలమీద వంత ప్రేమ యుండె ను. సుభద్ర కేటులుండునో!

ప్రాతఃకాలమున గౌరీపతి ప్రధాని, కార్యాలయాధికారి వచ్చెను. బజిలి చటుక్కున లేచెను, నోరు పెకెత్తెను, నాలుక నెగిరించెను. చెవులు నిక్కపొడిచెను. ప్రధాని తన యాధికార గర్వమును మరచి కొంచెము నవ్వెను.

“ఓహో! ఇదేమి? క్రొత్తదా?” అని పలుకుచు ప్రధాని సంతోషముతో దానివంక చూచెను.

“బిజలీ! మనతో కొలువుకు రావలెను, పదవా కేమా.”

ప్రధాని లోపలికి వచ్చి, బిజిలీయొక్క వెన్నపై నెమ్మదిగా నడచెను. బి. ఏ., జాంచి యాజమానుని యాతనిని ఆదరముతో కుశల ప్రశ్నములు నడిపెను; ఒక్కొకదానికి కన్నులతో బిజిలి ప్రత్యుత్తర మిచ్చెను.

“ఏది నెక్కడ సంపాదించితివి?”

“దీనినిప్పుడే యిరువది రూపాయలకు కొన్నాను.”

“పెండ్లివాడవు కావలెనని యున్నావు. ఇల్లును గొనుటకు సొమ్ము సేకరించు చున్నానని తలంచుచుంటిని.”

“నిజమే! కాని అయితే నాస్నేహితుని కొరకు నిదే నిలువ కొనవలసి వచ్చినది, తలచినప్పుడు జరిగెను. ఇంత గొప్ప ధనముతో వాలించు చున్నందున నేను విముఖుడనగా జాలనైతిని.”

“వివాహ సంబంధము ఇంక నెన్నిరోజులిని గూర్చి యాలోచనముఖుడవు గావలసి యుండును.” అని ప్రధాని మందహసించెను.

అధికారి మాటలను నిరసించుటకు ఎట్టివారికి తగదు గావున సుగుణ భూషణుడు తన యుపదేశాంగీకార సూచకముగా ముఖవికాసమును గనపరచెను. ఇక సుభద్ర యెట్లు భావించునో గదా యని విచారించసాగెను. సుభద్ర బిజిలియొక్క ననుకూల సానుభూతి యను మనస్సుకు నుంచుకొనెను. ఆ సాయంకాల మామెను దర్శించ వలసి యుండెను. అప్పుడు బిజిలిని గొన్న విధము చెప్పక తప్పదని తలంచెను. వారు కలిసి నప్పుడెల్ల సేకరించిన ద్రవ్యమును గణించుచు, నిశ్చిత కాలము నుండి గడచిన కాలమును దీసివేయు చుండిరి. వారిరువురకు లక్ష్యసూచకముగా ప్రేమించి యుండుట వారు గ్రహింపగలరు.

ప్రధాని కొన్ని కాగితములను బల్లమీద పెట్టి, వానికి వ్రాయవలసిన ప్రత్యుత్తరములను గూర్చి, చెప్పు చున్నప్పుడు, అతని కేమియు బోధపడలేదు. సుభద్ర యేమనునో యనుభయమే యాతని బాధించు చుండెను. అయినను నాతడు సంతోష సహాయము మానసిక స్థితియందుంచుకొనెను. ఏలయన సుభద్ర యాతని నడిపించినది.

ఆ సాయంకాలము సుభద్రను దర్శించెను. ఆమె యత్యంత సంతోషముతో నాహ్వానము చేసి యిట్లు పలుక సాగెను. “నిన్న మాయన్నగారు, నేను, పలకరించుట కేగినాము అచ్చట చక్కని గృహమొకటి కలదు. క్రొత్తది మనకొరకే సిద్ధమయి నిలుచు న్నది. ఆయింటి యజమానితో గూడ మాటాడినాము. షరతులు చాల సుకరముగా నున్నవి. ఏమనుకొన్నావు! మొదటికిస్తా యిరువదిరెండు రూపాయలిచ్చిన మనకు లభించగలదు? మేము తీసికొందుమని చెప్పినాము. రేపటిదనుక యాగుమని మాటయిచ్చినాడు. మనము వెళ్లి చూచినచో సరా! అప్పుడు మనమేమియో యొకటి నిశ్చయించుకొన వచ్చును. నాకు యింటి విషయములో నంగీకారమైనచో, సరాసరి మన స్వాధీనమైన వచ్చును అనగా మనము కొనవచ్చును. తరువాత——నరే—— నేను చెప్పబోవునది గ్రహించితివే యుండదు.”

‘ఇరువదిరెండు రూపాయలు’ అనుమాట సుగుణ భూషణరావు కర్ణములకు వచ్చినప్పుడు ఆ మొత్తము సరిగా నాతని వద్దనుండెను. ఇప్పుడో ఏబదిరెండు రూపాయలు. బిజిలిమాత్రమే. గృహములను గణించియు, గృహయజమానులను గురించియు నతనికి గొంతయమును పనులున్నను, ఇరువదిరెండు రూపాయల కొద్ది మొత్తమేయని యాతడు గ్రహించెను. ఇరువది మూడు రూపాయలు తక్కువగా నున్నందున, అగృహము లభించు తెఱగు నాతనికి కనపడకుండెను.

ఏమి పలుకుటకు తోచక క్లిష్ట స్థితిలో నుండెను. సుభద్ర యాతడు మిగుల సంతోషించునని యూహించు చుండెను. సామాన్యముగా నట్లే యుండి యుండును, కాని యిప్పుడు వాక్కు బంధనమైనది. అతడు ధీరము లేని దయనీయులనే భావించినందున సుభద్ర నేత్రములు సంతోషముతో ప్రకాశించుచుండగా, ఒకచక్కని కొలువు ఇరువది రూపాయలు వ్యయము చేసిన సంగతి యెట్లు చెప్పగలుగును. ఆలోచించి యుగిసి చేసినట్లు ఆడినకొను చుండెను. కాని యిట్టి చిక్కు తటస్థించునని తలంచి యుండలేదు. తనకు జెందని సొమ్మును స్వాధీనపరచినట్లుగా నతడు భావించుకొనెను.

ఈ క్రొత్త సమస్యను గూర్చిన ఆందోళనా పూరిత హృదయముతో, వికట ముఖవిలాసముతో నాతడట్లు నిలువబడి యుండగా, సుభద్ర సోదరుడప్పటికి గదిలోనికి వచ్చెను.

“అదుగో! అన్నయ్య ఆయన మనలను తన బండిలో తీసికొని పోగలడు. మీరా గృహమును జూడవచ్చును. పద మీకది నచ్చినచో నింటి యజమానుని రేపు మీరు చూడవచ్చును.” అని సుభద్ర సంతోషాతిరేకముతో బలికెను.

వారు ముగ్గురు నాబండిలో గూర్చుండి పురబాహ్య మందలి క్రొత్త బస్తీకి బయలు దేరిరి. క్రొత్త యిండ్లు, బంగాళాలు, తోటలు అచ్చటచ్చట ముగిసినవి కొన్ని, ముగియనివి కొన్ని వారికి దృష్టి గోచరమయ్యెను. సుభద్ర సంతోషోత్సాహములలో మునిగి తేలుచుండెను. ఆమె యాయింటిని, గూర్చి యత్యంత వివరముగ నందు గొందులు, దొడ్డి వాకిళ్లు మొదలగు వానిని వర్ణింప సాగెను. ఆమె యిష్టగించినంత బాగుగ తాను దాని నిష్టగించని యెడల, ఆమెకు నుదాసీన భావము కలుగునని యాతనికి తెలియును. దానిని జూచుటకు పోయినను, అదితాము వాంఛించు చున్న యాదర్శ గృహమని కూడ తెలియును. అయినను ఏబది రెండు రూపాయల కది లభింపదని కూడ బాగుగ నాతనికి తెలియును.

సుభద్ర చేయుచున్న స్తుతి పరంపరకు నడ్డము వచ్చి యామె సోదరు డిట్లనియె. “సుభద్రా! నీవా యింటిని గొనుటకు గాక యమ్ముటకు వచ్చినటులు న్నది. అయింటిని గూర్చిన సదభిప్రాయమును యజమానుడు గ్రహించిన యెడల, దాని విలువ హెచ్చును సుమా.”

“ఆ. అట్లన్న కెటుల గాదు. ఆతడు చాలమంచి వాడు సునిచారపరుడైన వాంకే దానిని ఇరువదిరెండు రూపాయల ముదల కొక్కముకు ఇచ్చుటకు నాన్నాడు నుసురు చునిగారు చేయవలె చెప్పినాము.”

“అయ్యో! దైవమా! నేనెంత అవివేకమునో తామెకు తెలిసియుండదా!” అని యాతడు తలంచెను.

గృహమును దర్శించిరి. సుందరముగ నుండెను. అందరును సంకేతించిరి. నిజముగ నదివారు వాంఛించు చున్నట్టిదియే. గాలి వెలుతురు చక్కగ నుండెను. విలాసపురుషుని ద్వార బంధములకు గిటికీలకు చక్కని రంగు పూయబడి యుండెను.

సేవించినను మెచ్చని యామె సోదరుడు కూడ దానిని మెచ్చుకొనెను. “ఇది చక్కని చిన్న కుటీరము” అనునదియే ఆతడు చెప్పిన వ్యాఖ్యానము.

సుగుణ భూషణ రావు కూడ దానిని మెచ్చుకొనుచు, సుభద్రతో పూర్తిగా నేకీభవించెను. ఇదివరకు జూచిన యన్నింటికంటె నిది మేలుగానుండెను షరతులుగూడ మంచివే. ఇరువదిరెండు రూపాయలు ముందటి బాక్కము, తరువాత నెలకు పదేసి రూపాయలు.

ఇంటి యజమానిని మఱునాడు చూచుటకు సమ్మతించెను. తానుకూడ బెట్టగలిగిన సొమ్ము ఇరువది రూపాయలు తక్కువగా నున్నదని సుభద్రకు జెప్పుటకు మనస్కరించకుండెను. కడపటి వారమిద్దరే కొంతముగా నుండు సమయమునకు వేచియుండ దలంచెను. అప్పుడో బిజిలిగొన్న విషయము వెలువరచక తప్పదు.

చివరకట్టి సమయమునకూడ తిలస్కరించెను. అప్పుడు సుభద్ర యాశాతరంగములు ప్రబలకనుకునే నరికట్టబడినవి వచ్చెను.

సుగుణుడుత్సాహముతో ,,లేచే మన సొంయింటిని కొందము'' అని పలుకును, ,,అనగా ఏబది యైదు రూపాయలను వచ్చునెలల వాయిద్ద తున్నదంతయు వంతేనే—నే—నేను ఇరువది రూపాయలను నొకరుక్కడను గొన్నాను.'' అని మెల్లగ జారవిడిచెను.

ఆశ్చర్యము, విషాదము, విసుగు మొదలగునవి సుభద్ర కంఠస్వరమును గప్పివైచెను.

,,అవును. ప్రతాప రావునకు పైకము కావలసి వచ్చెను. అతని కొక్కడను దొరకదయ్యెను. కావున తన బిజిలిని నాకమ్మజూచెను. అది బిల్లియందే శ్రేష్ఠ మంచి జాతికుక్క—నే—నేనుకొని యున్నాను. అదిచాల మంచికుక్క.''

ఈ విచార హేతువులు వినినప్పుడు ఎట్టి బాలికకైనను సంతోషోత్సాహములుండవు. కొంతతడవు నిశ్చేష్టితయై, సుభద్ర యేమనసాగెను

సుగుణుడామె నమనయించుటకు, ప్రయత్నించెను. కాని యేమోహనతనిని కసరి వైచెను. వికట సందర్భములందు ఆమెను సుముఖు రాలింజేసి కొనుటకతని కెల్లప్పుడు సుకరముగా నుండెను. కానియిప్పుడో! తప్పంతయు దనదే యయ్యెను. సుభద్రకంటె నానే యొక్కని విషమదశ పాలయ్యెను.

ఆమెను తృప్తిపరచు నుద్దేశముతో ,,నావద్దనున్న ధనమునకే యిల్లు నిచ్చుటకు యజమానుని సమ్మతిపరచెదను.'' అని పలికెను.

,,దానివల్ల ఎంతమాత్రము లాభము లేదు. అతడు చెప్పిన షరతులు,కఠిన పక్షమైనవని స్పష్టముగా మాతో జెప్పినాడు. అయ్యో! ఇప్పుడు కుక్కను కొనవలసిన యావశ్యకమేమి వచ్చె? ఇల్లు నాకు కుక్కయేనా మనకు గావలసినది!'' అని విచార పూరితముగ నామె పలికెను.

ఆమె నుఖు బాష్పములు ప్రవహింప సాగెను.

,,ఇదిగో! బిజిలిని చూచిన నీవును సంతోషింతువు. అదిగాక, ప్రతాపునకు పైక మవసరమయ్యెను.'' అని యాతడు సమ్మతింప జూచెను.

,,అయితే యిల్లయ్యె. పుల్లయ్యల కందరకు పైక మవసరమయ్యె, వారి దగ్గరనున్న దానిని వదిలించుకొన దలచినచో, మీరు కొనుటయేనా. మీకుక్క నాకి యిష్టము. అది నాకి సహ్యము'' అనియామె స్ఫుటముగ బలికెను.

వారిద్దరు సుభద్ర తండ్రిగారి యింటి తోటలో గూర్చుండి యుండిరి. పండు వెన్నెల వ్యాపించియుండెను. మందమారుతము వీచుచుండెను. సద్భావ్య చంద్రుని మాంత్రిక శక్తిని, గూడ మరచి, యట్లు మాటాడుచు, సుభద్ర తటాలున నిలువంబడి, ఏడ్చుచు నింటిలోనికి బయలుదేరెను. కవాటము బంధించిన ధ్వని యాతని కర్ణ తాడిత మయ్యెను.

,,సుభద్రా!'' అని యాతడు కేక వేసెను.

ప్రత్యుత్తరము లేదు.

ఇదియే వారి ప్రథమ కలహము.

చాత్తాద (శ్రీ) వైష్ణవ మహాసభ

హైదరాబాదు

శ్రావణ శుద్ధ సప్తమి (౨౨-౧౧-౧౯౩౬ వ) శుక్రవారము పగలు ౧౨ గంటలకు ముషీరాబాదులోని శ్రీరామ మందిరమునందు శ్రీ శ్రీమాన్ కేశవ పట్నం పదవస్తు జీయరుగారి యధ్యక్షత క్రింద సమావేశమగును. సాంఘికులు దయచేయ ప్రార్థితులు.

యాదాడం రామానుజం

ఆహ్వాన సంఘ కార్యదర్శి

వివిధ విషయములు

రొమేనియా రాజు

వీరు రెండుమూడు నెలలనుండి అస్వస్థులయియుండి యీ నెల ౨౦ తేది కీ॥ శే॥ లయిరి. వీరి మనుమడు మైనరు. ప్రస్తుతము రిజెంటు ఏర్పరుపబడెను.

స్టాచూటరీ కమీషన్

మంత్రుల సభయందు యీ కమీషన్ నియామకము గూర్చి విచారణ జరుగుచున్నదట. రోనాల్డు షే గారు అధ్యక్షులుగ నుండరని తెలియుచున్నది.

హిందూ మహమ్మదీయ మైత్రి

హిందూ మహమ్మదీయుల సంబంధము గూర్చి విచారించుటకు బొంబాయి నగరమున రౌండు టేబిల్ కాన్ఫరెన్సు జరుగునని తెలియుచున్నది.

సరోజినీ దేవి సందేశము

స్వామి భవానిదయాలుగారు దక్షిణాఫ్రికాకు ప్రయాణమై పోవుచుండ ఆ వటివారికి శ్రీమతి సరోజినిదేవి గారు చక్కగా ఆలోచించి ప్రవర్తింప వలయుననియు, ఆదరేకాఫీ ప్రాయులై యుండవలయుననియు సందేశమంపిరి.

ప్రార్థన దినము

జులై నెల ౨౪వ తేది రంగీలారసూలు తీర్పు విషయములో ప్రత్యేక ప్రార్థన దినము జరుపవలయుననియు, ఆందోళనము కలుగజేయుచున్న ఈవివాదము త్వరలో మాన్పవలయునని మహమ్మదీయులు ప్రార్థింప వలయుననియు, న్యాయమూర్తి దిలీపుసింగుగారి తీర్పు రద్దుచేయుచుగాని లేక మత ప్రవక్తల దూషించుట నేరమని విధియించుచు నిర్ణయించవలయుననియు న్యాయమూర్తులైన రాజేనామాలివ్వవలయునని తీర్మానము చేయుట భావ్యము గాదనియు, మత ప్రవర్తకుల దూషించుట నేరమని చట్టము నేర్పరుప వలయుననియు, ఇందులకు మహమ్మదీయు లాందోళన మొనర్ప నవసరమనియు మహమ్మదలీగారు ప్రకటించిరి

కాంగ్రెసు మహాసభాధ్యక్షత

హిందువులకును మహమ్మదీయులకును కూడ నామోదకరముగా నుండునట్టి విధానము కాంగ్రెసువారు సిద్ధపరుప వలెనని మనము కోరుచేడల అట్టి విధానము నామోదింప జేయుటకు అన్సారీగారే సమర్థులనియు కాంగ్రెసులో హిందువుల సంఖ్య హెచ్చుగా నుండుట బట్టి హిందువుడే అధ్యక్షుడు కావలెనని కోరుట ఆమోదింప జాలమనియు, కనుక డాక్టరు అన్సారి గారినే ఎన్నుకొనవలెననియు మహాత్మా గాంధీగారు సూచించి యున్నారు.

రవీంద్రనాథ టాగూరుగారు సింగపురము చేరుట

రవీంద్రనాథ టాగూరుగారు సింగపురము జేరిరనియు గవర్నరుగారి అతిథులై యున్నారనియు తెలియుచున్నది.

స్వస్తిదళ పరిచారము

దైవభక్తి, నరుల ప్రేమ, జంతువుల పోషణయు ఉండవలెను. మనకు ఎక్కువ మేలుజేయు నోరులేని సాధు జంతువుల గొంతులు కోసి ప్రాణము తీయుట భయంకరము. దయలేని వారీశ్వరభక్తులు కాజాలరు. నొప్పిని తెలుసుకొనుటకు విద్యయు, బుద్ధియు, అనావశ్యకములు, రక్షించుట పుణ్యము, నాశనము చేయుట పాపము. జంతువుల ఏడ్పును వినియుందువుగదా? రక్తము కారుట చూచియు గ్రుడ్డివారమా? కన్నులు చెవులు లేకున్నను ఉన్నను ఒకటే యగుట న్యాయమా? మనసు కరుగకున్న మానవు లగుదుమా? హింసజేసి మాంసము తినవలెనో చెడువిధులను, పవిత్రాన్నము గనిన చేతులా? మనస్సును చెడు మద్యము త్రాగిన నెవసివలము, నిర్మలజలము త్రాగిన చేతులా?

అహా! అన్యాయము!! ఆశ్చర్యము!!!

దయలేని నరులు దయ్యాలకులము. ఒకడు ఎవరు చేతితో మట్టిముంతను పట్టుకొని, కుడిచేతితో సత్తుతాలిని మరొకరికి యిచ్చినచో, అనురాగము మైలసత్తుతాలిలో మారి, యిచ్చినవాని దేహము మారి, మట్టిముంతను ఎక్కువదను సంతతి కలిగిన హృదయము గలవానిగా మార్చిన ఓ పాపులారా! చాలు నీ పవిత్రాచారము, నీ మార్గము, దయలేని తినుము మానుము, మడిమైలలు అగమెక్కి మెలగుము ఎంతగొప్ప పరీక్షలలో కడతేరెదవు, నీ ఆబద్ధపు భయము నుండి ఇంకను బాధి హిందూ సోదరులు విడువబడ లేదే! ఎందరెళ్ళకు? న్యాయము? ఆకలి నరకాల్లు విదలించు రక్తమాంసముల కీ మృతులు అన్ని తెగిపడుచుండి బయలువెడలు చున్నారు.

విదేశీయ క్రైస్తవ మహమ్మదీయ కైస్తవ నాయకులు, దీనులను సేవాచార సంకేతనుండి విడదీయు చున్నారు. ఇదివరకే కోట్లకొలది అవిహిందువులకు స్వేచ్ఛాదానము నొసగి, హిందూసంఘ కఠిన హృదయమును శుష్కింప జేయుచున్నారు. మీకు సత్యాసత్య విచారశక్తి గల్గియుండియు, తగిన త్యాగము, ధైర్యములేక వెనుకముందాడు చున్నారు. ధైర్యములేని మానవుడు పతితపంద, నీ అంతరాత్మ పవిత్రతాగతిని గమనించి హిందూ జాతికొరకు ఆత్మసమర్పణముచేసి సార్థక జీవిత్వకమ్ము, భయమహామ్మ ఆశయమహామ్ము! పరమేశ్వరా జ్ఞానమిమ్ము!!

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర ఆషాఢ బ॥ ౧౪
బుధవారము

నగర పారిశుద్ధ్యము

గతసంచికలో మేమనేక సారులు నగర పారిశుద్ధ్యము గూర్చియు, ఆరోగ్య పద్ధతుల గూర్చియు, నివేదించి యుంటిమి. అయినను జరుగవలసిన పని జరుగలేదు. వాతావరణము నందు మార్పు కలుగుటచే భారతదేశము నందచటచట కలరా వ్యాపించుచున్నది. అట్టి అపరిశుభ్రతకు నిలయమగు నిజాంరాష్ట్రమును తప్పిపోవునా? జిల్లాలయందు కలరా వ్యాపించుచున్నట్లు వార్తల వలన తెలియుచున్నది. నగరములో పొడసూపునేమో యని భీతావహము కలదు. మురికి కాలువలు, తొట్లు, కుంటలు మొదలగునవి పరిశుభ్రముగ నుండక పోయిన వచ్చుననుటలో నాశ్చర్యమేమున్నది. ఉస్మానుగంజుబజారు చెత్త పోయుటకు కుండీలు లేనందునను, ఒక ప్రక్కనపోసి యుంచుటచే నిత్యము తీసుకపోకుండుటచే దుర్గంధము వ్యాపించుచున్నదనియు, అచటి నివాసులు వ్రాయుచున్నారు. నగరమునందిట్టి పురపాలక సంఘమువారు శ్రద్ధనొసగని ప్రదేశము లెన్నియున్నవో చెప్పజాలము. ప్రజలకారోగ్యముగూర్చి శ్రద్ధలేదు. పురపాలకసంఘమువారు విధ్యుక్తధర్మము నెరవేర్చరు. కనుక ప్రతి సంవత్సరము ప్రబలుచుండు అంటువ్యాధుల కిదియే కారణమని చెప్పుట తప్పుగానేరదు.

వర్షాకాల మారంభము కాగానే ఈగలు వృద్ధి చెందును. సామాన్య జనులివి వృథాగ నొక పదార్థముపై నుండి వేరొక పదార్థముపైకి వాలుచుండునని అనుకొనుచుందురు కాని అవి తమ శత్రువులని భావించజాలకున్నారు. ఇవి కుళ్లిన పదార్థములపై వాలి వానిపై నున్న రసమును గ్రోలి మంచి పదార్థములపైన దెచ్చి జారవిడుచును. ఇందువలన రెండవ పదార్థము చెడిపోయి, అది తినినవారికి అనారోగ్యకరమగును. ఈ యీగలమూలముననే, పచ్చికూరల వలనను, కుళ్లిన పదార్థములు భుజించుట వలనను వాంతిభేది కలుగుచున్నది. ఈ కారణములనెరుగ జాలక మూర్ఖులు దేవీ కటాక్షమని తలచి ఆమెను సంతోషపరచుటకు నోరులేని మున్నపోతులను, మేకలను, బలియిచ్చుచున్నారు. దీనిపై అనవసర వ్యయములు చేయుచున్నారు. తమ అనాగరికత ప్రపంచమునకు చాటుచున్నారు. ఇట్టి నాగరిక యుగమున మూఢాభిప్రాయములకు తావిచ్చుట హాస్యాస్పదమనుట నిస్సందేహము.

ముఖ్యముగ ఈ కాలమునందు ఈగల గూర్చియు, శ్రద్ధవహించి కొనవలయును. ఈగలు వాలిన చనిపోవు కట్టి కాగితములు Fly paper అయినను, ఈగలబోను అయినను fly trep నాడవలయును. ప్రతి తిను పదార్థముపైనను మూతలు పెట్టవలయును. గృహములు ఫినైలు చేతనో లేక ఇతర ఔషధముల చేతనో కడుగుచుండవలయును. పచ్చికూరలు, పచ్చిమిరపకాయలు విసర్జించవలయును. గృహములలో గాలి, వెలుతురు, చక్కగా వచ్చునట్లు జూడవలయును. ఈ ఆరోగ్య సాధనముల వలన కలరా యైనను, ఇతర అంటువ్యాధులయినను పొడసూపజాలవు. అకాల మరణములు కూడను కలుగనేరదు. జీవములేని వాడిట్టి పద్ధతుల నవలంబించి జీవింపగలడాయని అందురు. కాని మానవుడు దైవముపైన భారమువేసి తాను చేయగలిగిన సాధనము లన్నియు జేసి ఫలితముకై పరమేశ్వరునికి విడువవలయును. ప్రయత్నము లేనిదే కార్యము కాజాలదు. సత్కార్యాచరణయే అన్నిటికిని ముఖ్యాంశము. కుతర్కములచే కార్యసాఫల్యము కానేరదు. కనుక దేశీయులు పై పద్ధతుల నవలంబించి సదా ఆరోగ్యులయి యుండగలరని కోరుచున్నాము

రంగీలా రసూలు తీర్పు

న్యాయమూర్తి దిలీపుసింగుగారి తీర్పుపైన మహమ్మదీయ ప్రపంచము తీవ్ర నిరసనము గనపరచుచున్నది. వారిని వెంటనే పదభ్రష్టుని చేయవలయునని కొందరు మహమ్మదీయులు కోరుచున్నారు. ఉత్తర హిందూస్థానమందు హిందు మహమ్మదీయ సంబంధము తీవ్ర రూపము దాల్చుటకు ఉపన్యాసములును; ద్వేషము పురికొల్పు వ్యాసములును, లఘుపుస్తకములును కారణము. ప్రభుత్వము వారిట్టివి ప్రచురింపబడకుండ శాసించుట శ్రేయస్కరము. అయినను ఒక మతమువారు రెండవ మతమువారిని దూషించినంతనే మత ప్రచారము జరుగునా? ప్రాజ్ఞులిట్టి చర్య నామోదింపజాలరు. సర్వమత సమానమే ఆచరణ యోగ్యము. ఏ మత గురువులయినను అందరిచే గౌరవింపదగినవారే. మహమ్మదలీగారు హిందువులు కాఫరులనియు వాదించుచున్నారు. హజ్రతు మోహినీగారు మైత్రికలుగుట సంభవమని అనుచున్నారు. ఇట్టి యుపన్యాసములవలన కలహము పెచ్చరేగుచుండునే కాని తగ్గజాలదు. కావున భారతీయులు నిష్ప్రయోజనములగు కలహములు వీడి అన్యోన్య మైత్రితో నుండుట సముచితము.

విచిత్రమగు అంత్య సంస్కారము

పెద్దపల్లి దొరగారి శవము తురకల కిచ్చుట

(ఒక విలేఖరి)

పెద్దపల్లి దొరవారగు రాజేశ్వరరావుగారు గత శనివారమునాడు చెలిసెన్ని బజారులోని కొండ్లే కిషన్ రావుగారి యింటిలో సాయంత్రము ౬ గంటల వేళ మరణించిరి. మరునాడు ౩ గంటల రాత్రి వేళ వారి శవము వెం. ౧౫౦౦౦ల డాలా మోటారుబండిలో నుంచుకొని కత్తారు నజీరు బేగు సాహెబుగారు మరియొక మహమ్మదీయుడు మువ్వురియును ఫలక్‌నుమా నద్దమోసరం పటాలము యొక్క దొరస్సు వద్దకి వెంటనే తీసికొని పోయిరట మరునాడు (ఆదివారము) మధ్యాహ్నము వరకు మహమ్మదీయ పద్ధతి ప్రకారము వారిని భూస్థాపితము చేసిరని తెలియవచ్చినది.

రాజేశ్వరరావుగారు నియోగి బ్రాహ్మణ కుటుంబమునకు చెందినవారు. కరీంనగరము జిల్లాలో వీరు జాగీరుదారు.

కొంతకాలమునుండి వీరికి మహమ్మదీయ మతమునందు విశ్వాస మేర్పడెననియు, నమాజు, రోజాలు క్రమముగా నడుపుచుండిరనియు, ముస్లీమీయను మహమ్మదీయ నామమును పరోక్షముగా పెట్టుకొని యుండిరనియు వదంతి కలదు.

రాజేశ్వరరావుగారి మరణము సందర్భమున పొరపాటులు ఏవియు జరుగకుండ వారి మేనల్లుడగు శ్రీ రామరావుగారు మంచి ఏర్పాటులు చేయించిరి. మృతుని మత విశ్వాసముల కనుగుణ్యముగ, మహమ్మదీయ మత పద్ధతి ననుసరించి అంత్య సంస్కారములు జరిపించిరని తెలియుచున్నది. రాజేశ్వరరావుగారు చనిపోయిన తరువాత వారియింటిలో ఖురాను పఠన ధ్వని వినవచ్చినదనియు. ఆరాధనము గూడ మృతుని సమాధి మహమ్మదీయ మత ప్రకారముగ „రసూలు, ముస్తఫా” అను పవిత్ర నామముల దలదాలుచు .... వినినవారు తెలుపుచున్నారు ఈ విధముగ మృతుని శవమును కత్తారు నజీరు బేగు సా॥ ప్రభృతులగు ముఖ్యులగు బంధువుల వలన నప్పగింపబడెననియు పతి దేశ్ము బజారులోని జనులు చెప్పుకొను చున్నారు.

హిందూ సంఘమును వదలిపెట్టి మహమ్మదీయ మత విశ్వాసములతో, అనుత సంబంధములగు పూజా విధానములతో సత్సంగముల కొలది గడిపి యట్టియు, తుదకు శవము శవములను ఇస్లాము పద్ధతిన భూస్థాపితము చేయించి పెట్టియు ఈ వ్యక్తి పరకాలాంతగ వర్య అశ్రుతపూర్వము. ఈ పద్ధతిన జీవయాత్ర గడుపుచున్నవారి సంఖ్య నిజాం రాష్ట్రాంధ్రదేశమున చాల తక్కువ.

స్థానిక వృత్తాంతములు

న్యాయవాదుల మహాసభ

రాబోవు ౨౯, ౩౦, ౩౧ తేదీలను ౧౯౨౭ సం॥ తారీఖుల యందు హైదరాబాదు నగరమున న్యాయవాదుల మహాసభ సమావేశము కాగలదు. ఆహ్వాన సంఘాధ్యక్షులు మౌల్వీ అబ్దుల్ ఖయ్యూం సా॥ హైకోర్టు వకీలు గారు. అధ్యక్షులు పండిత కేశవరావుగారు. ఆహ్వానసంఘ కార్యదర్శి మిస్టరు ఖలీలుజ్జమా బారిస్టరుగారు, పై తారీఖులు సెలవుదినములు. ఈ మహాసభలో న్యాయవాదులయొక్క యోగక్షేమములను గూర్చి తీర్మానములు జరుగును. ఆహ్వానసంఘ సభాసదులు రు॥ ౫-ల చొప్పునను, ప్రతినిధులు రు॥ ౩ ల చొప్పునను రుసుము చెల్లించవలయునట.

ఆంధ్రనగరము (వరంగల్లులో) కాలేజీ

మానుకోండయందు ఉస్మానియా విశ్వవిద్యాలయముపక్షమున కాలేజి తరగతులు తెరచుటకు విశ్వవిద్యాలయము యొక్క సెనేటు సభవారు అంగీకరించిరని తెలియుచున్నది.

రైలుమార్గము కొట్టుకొనిపోవుట

వర్షము యొక్క వేగాధిక్యమువలన మహబూబు నగరముపైపు పోవు రైలు శ్రేణిపై మనూరు మైలందూరము కొట్టుకొనిపోయినది.

ప్రారంభోత్సవము

సెంటుజార్జి గ్రామరుస్కూలు (హైదరాబాదు) యొక్క ప్రారంభోత్సవము, బహుమాన ప్రదానోత్సవమును ... జరుపబడినది.

ఉస్మానియా కాలేజి ప్రిన్సిపాలు

గత శుక్రవారమునాడు మిగా ఇంగ్లాండునుండి వచ్చిరి. వీరు విశ్వవిద్యాలయముయొక్క శిలవా ... కొన్ని మాసముల క్రిందట ఇంగ్లాండు వెళ్ళియుండిరి.

ప్రవేశపరీక్ష

రాబోవు శుక్రవారము (౨౨, ౧౦ తేదీ) నాడు ఉదయము ౯ గంటలకేక ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులను న్యాయమూర్తి గిరిరావుగారు బహుమానము లొసగెదరు. ఆదరము దయచేయ ప్రార్థితులు. అని పాఠశాల సభా కార్యదర్శులు తెలుపుచున్నారు.

క్రొత్త ఉర్దూ పత్రిక

ఖుర్షీదె దక్కన్ అను ఉర్దూ వారపత్రికను విద్యాలంకార్ బారిస్టరుగారు రాబోవు నెలనుండి ప్రకటింతురని తెలియుచున్నది.

లోకమాన్యుని పుణ్యతిథి

రాబోవు సోమవారమునాడు ఎప్పటివలెనే ఈ సంవత్సరము, లోకమాన్య తిలక మహాశయుని పుణ్యతిథి సందర్భమున మహాసభ వివేకవర్ధని నాటకశాలయందు జరుపబడును.

విరాళము

శ్రీ రామరావు నగదాల్కర్ గారు కీర్తిశేషురాలగు తమభార్య జ్ఞాపకార్థము ... నారాయణ గూడలోని బాలికా పాఠశాలకు ... వెల నిచ్చిరి.

జాగీర్దారుల సెలవు

ఈ విషయమున క్రింది క్రొత్త నియమములు ఏర్పరుపబడినవి.

(౧) యాభైవేలకు మించిన ఆదాయముగల జాగీర్దారులు (దేశము బయటకు) పోవలసిన అనుమతి ప్రభుత్వముయొక్కయు,

(౨) రెండులక్షలనుండి మూడు లక్షలవరకుగల జాగీరుదారులు ప్రభుత్వసభ (బాబె హుకూమతు) యొక్కయు,

(౩) ఒక లక్షనుండి రెండులక్షలవరకుగల జాగీరుదారులు ప్రభుత్వసభాధ్యక్షుని యొక్కయు,

అంతకు తక్కువ జాగీర్దారులు రెవిన్యూ డైరెక్టరు గారియొక్కయు అజ్ఞను పొందవలయును.

ఆంధ్ర బాలికల మేళా

రాబోవు గణపతి ఉత్సవముల నిమిత్తము ఆంధ్ర బాలికల మేళాయొక్క ఉత్సవము, ఎర్రమంజలి శ్రీమతి వరలక్ష్మమ్మగారును, శ్రీమతి జోషి గారును నిశ్చయించినారు. ఈ విషయమున నొక స్త్రీల కమిటీ నిర్ణయింపబడినది. ఆంధ్ర సోదరీ సమాజములోని పలువురు వినుషీమణులు ఇందు పాల్గొనుచున్నారని తెలిసినది. ఆంధ్ర సోదరీమణులు ఈ ప్రయత్నము శ్లాఘాపాత్రము. ప్రతి యాంధ్ర సోదరీమణులు ఈ ప్రయత్నమునకు తోడ్పడుట ధర్మము.

విద్యార్థుల గణపత్యుత్సవము

ఈ సందర్భమున విద్యార్థుల చేతిపనుల ప్రదర్శనము జరుప నున్నారు, విద్యార్థులును విద్యార్థినులును, ఈ కార్యమున పాలుగొనుట ఉత్తమము. పాఠశాలాధికారులు తమతమ బాలురయొక్కయు, బాలికలయొక్కయు, చేతిపనులు పంపి ప్రోత్సహింప వలయును. మంచిపనులు చూపిన వారికి బహుమానములు లభింపగలవు అని బి. సి. హనుమన్నర కర్ గారు, కార్యదర్శి విద్యార్థి గణపతి ఉత్సవ సంఘము, రసిడెన్సి బజారు హైదరాబాద్ దక్కను, ప్రకటించినారు.

వైద్యశాలలు

ఈశకాలల యందుక్రిష్ణా తరగతి తొలగించుటచే కొందరు విద్యార్థులు తీసివేయబడిరి. వీరు కనుక మూడు సంవత్సరముల కాల ముంచుటకును, ఇప్పుడు తీసివేయుట అన్యాయమనియు దరఖాస్తు పెట్టుకొనిరి. ... జరుగునని ఇండియా డైయిలీమేలు పత్రిక వ్రాయుచున్నది.

ప్రభుత్వసభా కార్యదర్శి

మౌల్వీ సయ్యదు మహమ్మదు హెహిదీ సా॥ వారు యీపదవికై నియమింపబడిన తేదినుండి నెలకు వేయి రూపాయల జీతము మిచ్చుటకు అంగీకరింపబడినది. వీరు యీపదవిపై స్థిరపరుప బడిరి.

ఇండియా సర్వ సేనాధిపతి

లేడు (... జాకెబ్) వీరు సికింద్రాబాదుకు రానున్నారు.

ఎల్. ఎమ్. బి. మొదటిసంవత్సరము

మొదటితరగతి:—౯, ౧౪, ౪౭, ౩౧, ౪౦, ౧౩, ౧౭, ౨౦, ౬, ౨౯, ౫, ౫౧, ౧౨, ౪౪, ౪౬, ౧౧, ౨౬, ౧౦, ౩౨, ౨౭, ౧౯, ౭౯,

రెండవతరగతి:—౪౨, ౪౫, ౧౫, ౪౩, ౫, ౩౮, ౪౧, ౪౬, ౨౫, ౨౪, ౨, ౧౯, ౨౨, ౩౩, ౩౫, ౪, ౩౯, ౨౯

వైద్యపరీక్షలు

అసిస్టెంటు సర్జనులు:—జి. యస్. హెర్బర్టు, వి. యస్వంతరావు, మిస్. పి. ఓ. డ్యాను, యస్. కృష్ణమూర్తి. అబ్దుల్ హమీద్, మిస్. బి. డి. సోనా, జాకబ్ నవాబు, మీరు సైఫుద్దీన్ బాంబేలీ, సి. వి. సుబ్బారావు, బి. యస్. కాలేజీ, ... లాల్, మిస్. హెడ్ ... వి. మోహనరంగం, మిస్. డి ... మిస్ ఎ సి. పాండిచేరి, ప్రతాపరావు, నాయకులు, ఎం. మహమూదు సిద్దీకీ, సబ్ అసిస్టెంటు సర్జనులు:—వి శ్రీరాములు, ఎం. హమీదుద్దీన్ ఖాన్, కే. మల్లికార్జునరావు, మిస్. సి. ... కౌమ, కె. సీతయ్య, వి. యం. రఘునాథరావు, ఎ హనుమంతరావు, ఎ. వి. శ్రీనివాసు, మొదలియారు, ఎం. బి పటగాముకర్, ఎస్. విశ్వం, ఎన్. రామకృష్ణారెడ్డి. డిగంబరు లక్ష్మణ.

మహాత్ముని లేఖ

ఈ క్రిందిలేఖ దక్కను మానవ సేవాసమితి కార్యదర్శి లేదు మల్లి నరసింహంగారికి పంపబడినది.

ప్రియమిత్రమా

మీ తంతివార్త మాకందినది. సికింద్రాబాదు నందు మహోన్నత మైన స్వాగతమును ... నిరుత్సాహపడలేదు. రాబోవు సంవత్సరము నీ కాలమునందు ... కలుగునని తలంచుచున్నాను.

ఇట్లు
మీ విశ్వాసపాత్రుడు
యం. కే. గాంధి.

డిటెక్టను

లేక రహస్యములు కనుగొను యంత్రము

దీని యుపయోగము:—ఉన్న చోట నుండియే దీనియొక్క ప్రయోగము వలన, అనేకమైన పనులను తెలిసికొని ఈ యంత్రమునుగొని నీవు తెలిసికొన వచ్చును.



ఏ పనియైనను మంచిదను, నీవు తెలియక నే జరిగెడి విషయములను ఏకాలమునందైనను దీని మూలముగా తెలిసికొన వచ్చును. నీవు తెలియకుండ నిన్ను వెంబడించి వచ్చువారిని నీవు తిరిగిచూడకనే దీనిగొని తెలిసికొన వచ్చును. దీనితో పలుకరముల రంగులతో ముద్రింపబడిన పటము ఫోటోగ్రాఫ్ పటములు ఆంధ్ర అందమైనవి నాలుగు నాలుగు పంపబడును. దీని ధర రు ౩—౦—౦ మరియు టపా వి. పి. మూలముగా పంపబడును. గాన సైకమ్ముగా ముందుగానే వ్రాయవలయును.

పారిసు ఎంపోరియము

జి. టి. మద్రాసు.

గ్రామసమాచారములు

కట్టెకూరు

ఉస్మానాబాదు జిల్లాయందున్న ఏ గ్రామమున షహాబేను ౧౦ తేదినాడు తహసీల్దారును, పోలీసు అధికారులును, కొందఱు జవాన్లను వెంటగొని ఖాల్సా గ్రామము, పాయెగా గ్రామమగు ఏ కట్టెకూరు పంచాయతీ యందున్న భూమి ఆక్రమించు కొనుటకు పోయిరి. పాయెగా గిర్దావరును, సుమారు నూరు మందియు వీరి పైబడుటకు వచ్చిరి. అంత తహసీల్దారు గిర్దావరును బిలిచి తాలుక్దారు ఆజ్ఞ చూపించెను. ఇంతలో అవూరనుండి తుపాకులు కాల్చిరి. పోలీసు పటేలు తమ్ముడు వెంటనే చనిపోయెను. జవాన్లకు గాయములు తగిలినవి. పోలీసు మొహతెమిం విచారణ చేయుచున్నట్లు తెలియుచున్నది.

ఘోరమైన ప్రాణహత్య

(ఒక విలేఖరి)

౨॥ ౧౧ షహరేవర్ నాటి కిసుమతు పురం తాలూకా ఆసఫ్ నగరంలో అంకల శరపయ్య భార్య ఈగు అచ్చమ్మ, ౨౦ సంవత్సరముల ప్రాయముకల దాన్ని దాని పినతండ్రియగు వీరయ్య, మఱియొక మాలవాడు, నార్సింగ్ నివాసములు కిసుమతు పురం గ్రామమునకు వచ్చి జొన్న చేనులో పట్టుకొని కత్తితో గొంతుకోసిరి. అచ్చమ్మవి కొన్నినగలు వీరయ్యవద్ద వుండినవట. తిరిగి అడుగుటచే యిట్టి నేరము చేయుట కంచినారని తెలియుచున్నది. వీరయ్యయు, మాలవాడును, పోలీసువారిచే పట్టుబడిరి. ఆసఫ్ నగరంలో నేరము విచారణ జరుగుచున్నది.

నల్లగొండ

(స్వకీయవిలేఖరి)

ఆంధ్రసరస్వతీ నిలయము

నిలయాభివృద్ధికై మార్గముల ఆలోచించుట.
వార్షికోత్సవము జరుపుటకు నిశ్చయించుట.
కార్యనిర్వాహకుల నూతన ఎన్నికలు

తా॥ ౧౯-౧౦-౩౬ ఫ. శుక్రవారము సాయంత్రము ఆంధ్రసరస్వతీనిలయమున నిలయాభివృద్ధిమార్గముల ఆలోచించుటకును, వార్షికోత్సవము జరుపు ఏర్పాటు లీయను నొక సభ సమావేశమైనది. అలవాటు ప్రకారము స్థానిక ప్రముఖులలో గొందరు సభకు రానున్నను, వచ్చిన మహాశయులందరేక గ్రీవముగ ఈ క్రింది తీర్మానముల గావించిరి.

౧. నిలయమునకు నూతన చందాదారుల నొనర్చు ప్రయత్నము చేయుటేగాక, ప్రస్తుతము బాకిపడియున్న చందాలను వసూలు చేయుటకై మ. రా. శ్రీ శేషాద్రిరావు (వకీలు), శ్రీనివాసరెడ్డి (వకీలు), బోయినపల్లి వెంకటనర్సింహారావు (వకీలు) కె. రాములుగార్లతో గూడుకొనిన నొక ఉపసంఘమేర్పడవలయును.

౨. ప్రత్యేకముగ నొక గౌరవ పుస్తకాధ్యక్షుని ఏర్పాటు చేయవలయును.

౩. వార్షికోత్సవము కొరకు ప్రస్తుతము నిలువయున్న ధనముగాక, మరి కొంత ధనము ప్రోగు పరచవలయును.

౪. వార్షికోత్సవమునకు ఆహ్వానితుల నియామకము గురించి, కేంద్రసంఘ కార్యదర్శిగారికి వ్రాసి తెలిసి కొనవలయును.

౫. కేంద్రసంఘ సమావేశము, సూర్యాపేట సభలు, ఈ వార్షికోత్సవముతోబాటు నల్లగొండయందు జరుపుటకు వీలున్నదాయని ఆయా కార్యదర్శులకు వ్రాసి తెలిసికొనవలయును.

౬. కార్యనిర్వాహకులలో నూతన ఎన్నికలు ఈ క్రింది రీతిని అమలులలో రావలయును.

మ.రా.శ్రీ. పులిజాల వేంకట రంగారావుగారు ఎం. ఎల్. ఎల్. సి. హైకోర్టు వకీలు, అధ్యక్షులు.
,, కొమ్మరాజు కోటేశ్వరరావుగారు కంట్రాక్టరు. ఉపాధ్యక్షులు.
,, కె. రాములుగారు. కార్యదర్శి.
,, సి. శంకరయ్యగారు పుస్తకాధ్యక్షులు. (లైబ్రేరియన్)

కార్యనిర్వాహక సంఘ సభ్యులు.

మ.రా.శ్రీ. శ్రీనివాసరెడ్డిగారు హైకోర్టు వకీలు.
,, పి. శేషాద్రిరావుగారు వకీలు.
,, ష. వెంకటరామ నరసింహరావుగారు నీలగిరి పత్రికాధిపతులు.
,, బోయినేపల్లి వెంకట నర్సింహారావుగారు వకీలు.
,, రాంచందర్ జీ గారు సేటు.
,, దామా కనకయ్యగారు ఉపాధ్యాయులు
,, వెంకటాద్రి గుప్తగారు వకీలు.

వార్షికోత్సవమునకై ధనము ప్రోగుపరచవలయునను సందర్భమున సుమారు ముప్పది రూప్యముల వాగ్దత్తములం తత్క్షణమే చేయనైనవి. మ. రా. శ్రీ ఎం. నారాయణరెడ్డిగారు (వకీలు) కొంత ధనము ప్రోగు పరచెదనని చెప్పి తమ యుత్సాహమును వెల్లడించిరి.

కొమ్మరాజు కోటేశ్వర రావుగారు తమ వద్దనున్న గ్రంథబాహుళ్యమును నిలయమునకు నిచ్చెదనని వాగ్దానముచేసిరి కాని, పాఠకులు వానిని నిలయమున నేయుపయోగించు కొనవలెనని యుండినను కాని తమ గృహములకు దిసికొని పోజాలరని చెప్పిరి. ఇది కొంత వరకు మేలని యోచింపవలయును.

కలరాజాడ్యము

ఒక వారము నుండి ఇచ్చట కలరా సూచనలు గాన్పించుచున్నవి. దినమునకు సుమారెనిమిది, పది మందికి జాడ్యము తగులు చున్నది. చావులు మాత్రము విశేషముగాలేవు. నాకేసువారి సందర్భమున గొల్లవారు తెచ్చినపాలు, పెరుగులో ఈగలు వవనుండ మాచునట్లు హెచ్చరించి యున్నారు. లోకల్ ఫండ్ వారు గూడ నిప్పట్లు ఎక్కువ శ్రద్ధతీసికొందురుగాక.

బాల్కొండ

(స్వకీయవిలేఖరి)

కాలస్థితి

భగవంతుని అనుగ్రహమువలన పుష్యమినక్షత్రారంభమునుంచి వర్షములు చక్కగ కురియు చున్నవి. మేఘములు నాల్గుదినములనుండి ఆకాశమంతనిండియున్నవి. సూర్యుడు కనుబడుటలేదు కాని యేడ్చిన కండ్లు తుడిచినటుల వర్షములేని దినములేదు.

శూకకీటము

ఈ కీటకము పుట్టిననాటనుండి పెసరు, ప్రత్తి, జొన్న, మొదలగు పైరుల పాడుచేయు చున్నవి. ఇపుడు మరియు వర్షములచేత చచ్చునని జనులనుకొను చున్నారు!

సప్తాహము

ఆషాఢ కృష్ణ ౧౧ ఏకాదశి భానువారము నందు సప్తాహము సమాప్తమయినది. అంత్యదినమందు ఊరేగించుటకు వెళ్లిరి. చుట్టుప్రక్కలనుండి అనేక జనులు వీక్షించుటకు వచ్చియుండిరి. ఊరేగింపు వెంటవేశ్యలుండిరి.

మనిషిడొక్కలో గోవు

మియాంగ్యాను జిల్లా (బర్మాదేశము) మందు మింగిల్వను నాతడు చాలా కాలము నుండి పక్కశూలతో మిక్కిలి బాధనొందు చుండెను. శస్త్ర చికిత్సకై నొక వైద్యుని వద్దకిపోగా నతడు పరీక్షించి వడుమునందు పెద్ద మాంసము ముద్దనుండెనని అరికడుట వల్లనే బాధ కలుగుచుండెననిచెప్ప జాగ్రత్తగా పరీక్షించి శస్త్రముచేసెను. ఆమాంసము ముద్ద తీయగా నదొక చిన్నగోవు కానవచ్చెను. దానికిరెండు కొమ్ములు చిన్నతలయు, కొమ్ములమధ్య తెల్లని వెంట్రుకలు గానవచ్చెను. దానినొక గాజు సీసాయందుంచిరి. మనుష్యుడు బ్రతికియే యున్నాడు చికిత్స గావించు చున్నారు.

శ్రీమతి మాలినీబాయి బి. ఏ., బి. టి.

స్వీయ కథనము

[గడచిన జూను ౨౭వ నాడు ఈమె గులాబుఖాను బి. ఏ. అను ఉపాధ్యాయుని సివిలు మారేజి శాసనము ప్రకారము వివాహము చేసికొనినది. ఈమె సారస్వత బ్రాహ్మణ కులమున జన్మించిన యువతి. ఈమె తల్లిగారి తండ్రి సర్ రామకృష్ణ భాండార్కరు ఎం. ఏ. అను విఖ్యాత విద్వాంసుడు; పరిశోధన కర్త. ఈ వివాహము మహారాష్ట్రదేశము నందు ఎంతయో కలవరము కలిగించినది. "గృహలక్ష్మి" యను మహారాష్ట్ర పత్రికకు ఈమె ఈకథనమును వ్రాసికొనెను.]

గో. ప. సం.

౨౭ జూనునాడు నేను గులాబుఖాను బషీరుద్దీనుగారిని సివిలు మారేజి శాసనము ప్రకారము వివాహము చేసికొనిన విషయమునుగూర్చి పత్రికలలో వివిధములగు సంగతులు, వదంతులు వెలువడుచున్న సంగతి నాకు తెలిసియే యున్నది. వ్యక్తి విషయికమగు నీసమాచారమున కింత ప్రాముఖ్యత కలుగునని నేననుకొనలేదు. కాని ఇట్టిస్థితి సంభవించుటచే సంక్షిప్తముగనైనను మహారాష్ట్ర జాతియెదుట నా పక్షమున చెప్పవలసిన సంగతులను చెప్పుట ఆవశ్యకముగా తోచినది.

మతము: ప్రేమ

నా వివాహము విషయములో చేయబడిన ఆక్షేపణలలో అతిముఖ్యమైనది మతమును గూర్చినది. వివాహమునందు మతమునకు యోగ్యమగు స్థలమున్నదని నేననుకొనను. ఇరు హృదయములందలి ప్రేమాధిక్యము వివాహమును నిశ్చయించుట సత్యము. ఇరువురి స్థానముల కొరకు స్వాతంత్ర్యము కలిగినప్పుడు, మతముగాని కులముగాని, ఐశ్వర్యముగాని దానికి ఆటంకము కలిగించ కూడదు.

వివాహమునకు పూర్వము నేను బ్రహ్మసమాజవాదిని, వివాహము ఐనతరువాత కూడ నట్టిదాననే. నేను బ్రహ్మసమాజము వదలనందుచే, ఖానుగారిని హిందూమతమున కలుపుకొనిన సమయమున ప్రశ్న నామనస్సునకు తగులలేదు. వివాహము తరువాత కూడ నట్టి ప్రశ్న తోచుటలేదు. బ్రహ్మసమాజ తత్త్వముల నెరిగినవారు నా వివాహమున ఆశ్చర్యకరమగు విషయము కాంచజాలరు.

తండ్రి ఆజ్ఞ

తండ్రి యంగీకారమును గూర్చిన ఆక్షేపణ కలదు. మా తండ్రి బ్రహ్మసమాజమువాడనియు, అన్ని విషయములలోను ఆయన యుద్దేశములు ఉదారములనియు, ప్రతియొక్కరికిని తెలిసియే యున్నది. పూర్వాచార బంధనముల త్రెంచివేసినపుడు మా తండ్రికి కలిగించబడిన బాధలను ఆయన ధైర్యముతో నిలువబడిన విధము నెరిగినవారు, నా వివాహమున కాయన ఆక్షేపించియుండునని తలంచరు. నేనును అట్లే తలంచను. ఆయన మొదటినుండియు నాకు ఆలోచన విషయమునందు ఆచరణ విషయమునందును సంపూర్ణస్వాతంత్ర్యము నొసగియుండెను. అట్టి స్వాతంత్ర్యమును దురుపయోగించలేదని నేను తలంచెదను.

దౌర్జన్యము విషయము

మేమిరువురము వివాహము చేసికొన నిశ్చయించి ఏడాదిగాయినది. ఈ సంగతి నా ముఖ్య మిత్రులలో కొందరెరిగియే యున్నారు. అనుకూల సందర్భమును బాగుగ నాలోచించియే ఈ వివాహము జరుపబడినది కాని తాత్కాలికమగు ఆవేశము చేతగాదు కనుక నా వివాహ విషయములో దౌర్జన్యము ప్రయోగింపబడినదని కాని, బలవంతముతో వశీకరింపబడినదని కాని, చెప్పుట అబద్ధమగును.

మా యిరువురి యొక్క ఆస్తిని గూర్చిన సమస్య ఎప్పుడును ఉద్భవించనే లేదు. నాకు చెప్పదగిన ఆస్తియేమీ లేదు. నావద్దనున్న కొద్ది ఆస్తి లేకయే యుండినను, మా వివాహము జరిగియే యుండును.

మరియొక్క నిష్కారణ వదంతి

ఖానుగారు ఇంతకు పూర్వమొక వివాహము చేసికొని యుండిరను వదంతి కేవలము నిరాధారము. నేను ఉపకమాంసులను మండి బయలుదేరక పూర్వమే ఖానుగారు నా సెలవుపొందిరి. సివిలుమారేజి శాసనము ప్రకారము ఇయ్యవలసిన (౧౪) దినముల నోటీసు ఇచ్చియే యుండెను. ఏకారణము చేతనో పత్రికలలో ప్రకటింపబడెను. నేను పరదాలో దిగినప్పుడు కొందరు ఈ నోటీసు ప్రకటితమైన కాగితములను నన్ను అడుగుచుండిరి. ఖానుగారు కోర్టు రిజిష్ట్రారుకు నోటీసు ప్రకటనార్థము పంపలేదు. అట్టి ఆటంకములలో నేను ఆయనకు తోడుపడుదును, ఖానుగారితో గూడ కోర్టు బందిలో ప్రవేశించుటయే నెరవేరిన ఈ విషయమును ఎవ్వరును అడ్డగింపలేదు.

పునహా వచ్చిన తరువాత నెమ్మదిగ మా సంసారము నడుపుకొనవలెనని, మాకు కలుగు కష్టములను సహించుకొనుటకే, ఖానుగారు ఎవరిని మోసపుచ్చుటకు నన్ను తీసుకొని పోలేదు. ఆయనను కలియుటకు నేనే వచ్చి యొక నెలదినములు వారి యింటనే యుంటిని అని స్పష్టముగా కోరుచుంటిని. ఎవ్వరిని మోసగించి మాయోపాయముగా వచ్చినదానను నేనే.

పునహా ట్రైనింగు కాలేజి ప్రిన్సిపాలుగారి నుండి నాకును గులాబు ఖానునకును కలిగియుండిన ప్రణయముయొక్క సమాచారమును గూర్చి మా తండ్రికి ఉత్తరము వ్రాయబడినప్పుడు తాము కన్నబిడ్డయైన ఆడదానిని నేను సంగతులన్నియు చెప్పితిని. అప్పటికి మా వివాహమును గూర్చి నిశ్చయము జరుగలేదు. ఆసమయమున నేను అనుకొనలేదు.

ఇండియను బాలికా పాఠశాల (హుజూరుపాగా) యొక్క సుపరింటెండెంటుగా ఫీల్డింగుకన్య అధికార రీతిగా గాని అంతరంగికముగ గాని, నా వివాహ విషయమున ఎట్టి ఆక్షేపణయు చేయలేదు. ఎప్పటి ప్రేమయే నా విషయమున ఆమె కనుబఱచుచున్నది. వివాహానంతరము ఆమె నాయెడ అయిష్టము ఏమాత్రము చూపి యుండలేదు.

బలవంతము ఏమాత్రము లేదు

వ్యాధిచే వేదనను సహించిన కారణముచే మా వివాహమును గూర్చి నిశ్చయించకలిగి యుంటిమి. జరిగినదంతయు బాగుగా నాలోచింపబడియే జరిగినది. వ్యక్తివిషయికముగ గాని, సందర్భ విషయికముగ గాని ఎట్టి బలవంతము జరుగలేదు.

ఈ వివాహమున పవిత్రత్వమును నేనేమాత్రము ఉల్లంఘింపలేదు. ఈశ్వరుని యస్తిత్వమును మరవలేదు. సందేశపత్రిక వ్యాపింప చేయుచున్న అసత్య వార్తలను చూచి నాకు చాల విచారము కలుగుచున్నది. వివాహమునకు కొంతకాలము (బ్రాహ్మ్యము) పూర్వమే చూచుచుండక పోయినను సందేశపత్రికాధిపతులు తప్పక చూచియుందురు. వారు ఆవార్తను ప్రాయిుణార్హము ఆయన పుస్తకము చూచియే యుండిరేమో నా వివాహ విషయమున ఇప్పుడు వ్యాపించుచున్న భయంకర దుర్వార్తలు తప్పక తెలిసియుండునని నా నమ్మకము.

అట్లుండ ఇప్పుడైనను, సందేశపత్రిక కొన్ని వార్తలను చూచినపక్షమున, తాము వ్రాసినదానిని, నిష్పక్షముగను, నిర్దోషముగను తమ పాఠకులకు ఆకస్మికముగా తెలిపినందులకు తప్పక పశ్చాత్తాప పడియుందురని నేను విశ్వసించుచున్నాను.

సుఖసంకట వ్యాధులు



హిందూ దేశమునందు ప్రబలముగానున్న సుఖవ్యాధులను బోగొట్టుటకు తెలియని మార్గము ఇట్టి వ్యాధులకు విశేషౌషధము ,,గొనొక్లిన్" అని ప్రసిద్ధి బడినది.

సెగరోగములు, మేహరోగములు, కఠిన దీర్ఘమైన మూత్రవ్యాధులు ,,గొనొక్లిన్" మందువలన ప్రపంచములోని వైద్యులచే నిరూపింపబడినది. వెలయున ఇదియే మేలయిన ఔషధము.

అన్నిచోట్ల దొరుకును లేక ఏజంట్లవద్ద లభించును.

జె. ఘోష్ అండుకో, మ్యానుఫ్యాక్చరింగు కెమిస్టు
సికింద్రాబాదు.

కేమిస్ట్ అండుకో, కెమిస్టు డ్రగ్గిస్టు,
హైద్రాబాదు

కావలెను

తెలుగు [illegible] కావలయును. పనినిబట్టి వేతన మొసంగబడును. దిగువ [illegible] దరఖాస్తు పంపవలయును.

గోలకొండ పత్రికా కార్యాలయము

హైదరాబాదు.

మిడిలు

తెనుగు సనాతన ధర్మము వెల. 1-0-0

,, సనాతన ధర్మ పీఠిక ,, 0-1-0

హారలాలు (చిత్రకథలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం).

క్రొత్త పుస్తకాలయము

మావద్ద నూతన విధముగ క్రొత్తగల రూపాయల పెద్ద కాగితములపై ముద్రించిన క్రొత్త పుస్తకాలయ్యాతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. మాకు ప్రతులకు రు. ౩ మాదిరి ప్రతులుకోరువారు అణాతపాలు బిళ్ళ పంపవలయును.

గోలకొండ ముద్రాక్షరశాల,

త్రూపుబజారు,

హైదరాబాదు (దక్కన్.)

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prtahapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.